

విఆర్ హైస్కూల్ అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- నెల్లూరు : భవిష్యత్ తరాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనలకు అనుగుణంగా వి ఆర్ హై స్కూల్ ను ఇంటర్నేషనల్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. విఆర్ హైస్కూల్లో జరుగుతున్న ఆధునీకరణ అభివద్ధి పనులను ఆమె క్షేత్రస్థాయిలో ఎన్సిసి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఉపాధ్యాయుల ఎంపిక సైతం శరవేగంగా జరుగుతుందన్నారు. ఒకప్పుడు వి ఆర్ హై స్కూల్ ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉండబోతుందో చేసి చూపించబోతున్నారు.

దేశ సార్వభౌమత్వం..మతసామరస్యం కాపాడాలి

'జక్కా' కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టారు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దేశ సార్వభౌమత్వం...మతసామరస్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప నాయకులు జక్కా వెంకయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని జక్కా వెంకయ్య భవన్‌లో 7వ వర్ధంతి సందర్భంగా 'పహల్గాం ఉగ్రదాడి– తదనంతర పరిణామాలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెల్లూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి , అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి జక్కా వెంకయ్య అన్నారు. ఒకప్పుడు ఒకరో ఇద్దరో ఉన్న పార్టీని వేలాది మంది నాయకులు, కార్యకర్తలను తయారుచేయడంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఈ సమస్య గుర్తించిన దానిని చివరివరకు పట్టుకొని విజయం సాధించేవరకు వదిలేవాడు కాదన్నారు. కేంద్రీకరించి పనిచేయడంలోనూ ఆయనకు ప్రత్యేక స్థానం ఉండేదన్నారు. వ్యవసాయ కార్మికులు, కార్మికులు, కర్షకులు, మతసామరస్యం, సారా ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఇక్కడ జరిగిన అనేక సామాజిక, వర్గ, కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. ఆయన లేకపోయినా అనేక మంది నాయకులను తయారుచేసి, కమ్యూనిస్టు పార్టీని బలమైన రాజకీయపార్టీగా తీర్చిదిద్దారన్నారు. ప్రజల మనిషిగా అందరి మనస్సుల్లో జక్కా వెంకయ్య నిలిచిపోయారన్నారు. భూస్వామ్య కుటుంబం నుంచి పేదల ప్రజల కోసం జీవితాంతం పనిచేశారన్నారు. పెహల్గాంలో ఉగ్రదాడి తరువాత బిజెపి, మోడీ దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారన్నారు. దాడి జరిగిన వెంటనే పాట్నా వెళ్లి రాజకీయ ఉపన్యాసం చేశారన్నారు. ఉగ్రదాడిలో మృతి చెందిన ఒక్క కుటుంబాన్ని కూడా మోడీ పరామర్శించలేదన్నారు. ఉగ్రవాద దాడి జరిగిన తరువాత 2న అమరావతి వచ్చారని, ఒక్క మాట ఉగ్రదాడి గురించి మాట్లాడలేదన్నారు. దేశం అంతా కులం, మతంగా వ్యతిరేకంగా ఐక్యంగా ఉండాలని కోరుతుంటే ఆర్ఎస్ఎస్, బిజెపి మాత్రం మతసామరస్యాన్ని విచ్చిన్నం చేయడానికి చూస్తున్నారన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నది అమెరికా అని , అఫ్ఘనిస్తాన్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్న సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదాలను ఉసిగొలిపి అమెరికా కమ్యూనిస్టుపార్టీని దెబ్బతీసిందన్నారు. 1989 తరువాత ఉగ్రవాదం తీవ్ర రూపం దాల్చిందన్నారు. పాకిస్తాన్‌కు అమెరికా మద్దతు ఇస్తుందన్నారు. కాశ్మీర్ సమస్యను వక్రీకరించి బిజెపి నాయకులు చెబుతున్నారన్నారు. వాస్తవ పరిస్థితులు పక్కన పెడుతున్నారు. ఇండియా– పాకిస్తాన్ విడిపోయే సమయంలో హిందు, ముస్లిం మత ప్రాతిపదికన విభజన జరిగిందన్నారు. కాశ్మీర్‌లో 70 శాతం ముస్లిములు, 30 శాతం హిందువలున్నారని, అక్కడ హిందు రాజు పాలనలో ఉండగా తాను భారత్‌లో కలవనని మొండికేశారన్నారు. ఈ సమయంలో పాకిస్తాన్ సైన్యం కొంత భాగం ఆక్రమించిందన్నారు.. . ఆ సమయంలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకొని మిగిలిన కాశ్మీర్‌ను కాపాడుకుందన్నారు. ఆరోజు నెహ్రూ, షేక్ అబ్దుల్లా లేకపోతే కాశ్మీర్ పాకిస్తాన్‌లో కలిసిపోయేదన్నారు. బిజెపి పాకిస్తాన్ మీదతోపాటు చైనా పైనా విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద దేశమని, అమెరికా చెప్పడం లేదని, బారత్, పాక్ తనకు ఒక్కటేనని చెబుతుందన్నారు. మోడీ ఎందుకు కాల్పుల విమరణ చేశారో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. సైన్యం, ఆయుధాలు,పెట్టుబడులు అంతా అమెరికా పాక్‌తో చేస్తుందని తెలిపారు. పెహల్గాం ఉగ్రదాడిని ప్రపంచమంతా ఒక్క ఉగ్రవాదిని పట్టుకోలేకపోయారన్నారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటం నిర్వహించాలని, అలా కాకుండా ముస్లిములకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం చేస్తుందన్నారు. పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని, ప్రపంచంలో ఒంటరి చేయాలని సిపిఎం చెప్పిందన్నారు. పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశ పరిచి ఉగ్రదాడి విషయం గురించి మాట్లాడాలని చెప్పామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జక్కా వెంకయ్య నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది వేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పార్టీని నిర్మించారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె. అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

జక్కా వెంకయ్యకు ఘన నివాళి

వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-నెల్లూరు : మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య 7వ వర్ధంతి ని పురస్కరించుకోని నగరంలోని ప్రతి డివిజన్‌లో సిపిఎం నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు అన్నదాన, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాలల్లో జక్కా వెంకన్న చిత్రపోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూ పోరాటాలు చేపట్టి వేలాది ఎకరాల చెరువు లోతట్టు భూములను భూమి లేని నిరుపేదలకు పంచిపెట్టిన మహోన్నత నేతగా పేర్కొన్నారు. అటువంటి నాయకుడి ఆశయ సాధనకు నేటి యువత పనిచేయాలని, ఆ దిశగా పయనించినప్పడే అటువంటి మహనీయునికి ఘన నివాళి అన్నారు.

శెట్టిగుంట రోడ్డు సెంటర్‌లో.. సిపిఎం, మున్సిపల్ వర్కర్స్ శాఖల ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 6,7 డివిజన్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శెట్టిగుంట రోడ్డు సెంటర్‌లో జిల్లా మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత,పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు జక్కా వెంకయ్య 7వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరయ్యారు. జక్కా వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది ఎకరాల చెరువు లోతట్టు భూములను జిల్లాలో పంచిపెట్టిన భూ పోరాటాలకు నాయకత్వం వహించిన గొప్ప మహోన్నత వ్యక్తి జక్కా వెంకయ్య అని గుర్తు చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి నాగేశ్వర రావు, షేక్ మస్తాన్ బి సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు కే చెంగయ్య, ఎం చిరంజీవి, బిపి నరసింహ, షేక్ జాఫర్ అలీ ఉన్నారు.

ఎసి నగర్ సెంటర్‌లో : సిపిఎం మున్సిపల్ వర్కర్స్ శాఖల ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని ఏసీ నగర్ సెంటర్లో నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల,పూలు వేసి నివాళు లర్పించే కార్యక్రమాన్ని సిపిఎం కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్యనారాయణ జక్కా వెంకన్న సేవలను కొనియాడారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, శాఖా కార్యదర్శులు మట్టిపాటి శ్రీనివాసులు, ఎం అశోక్, తాళ్లూరు భాగ్యమ్మ, నాయకులు జి కామాక్షమ్మ, జి కొండమ్మ,తాళ్లూరు లోకేష్,జి సురేంద్ర,మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ నగర్ అన్నదానం : కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు జక్కా వెంకయ్య ఏడో వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నెల్లూరు నగర 11వ డివిజన్లో సిపిఎం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి ర్పించారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి కత్తి.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, పేదల సంక్షేమం కోసం తన చివరి శ్వాస వరకు అవిశ్రాంత పోరాటం నడిపిన మహనీయుడు అన్నారు. సిపిఎం నాయకులు పి.శ్రీరాములు జి.నాగేశ్వరరావు,పి. సూర్యనారాయణ,మస్తాన్ బి,పద్మ,శివకుమారి,ఆర్. శ్రీనివాసులు, బి.నరసింహ,డివిజన్ శాఖ కార్యదర్శులు ఆవుల.పెంచలయ్య, జి.మురళి, సిపిఎం నాయకులు పసుపులేటి మల్లికార్జున్, గువ్వల.శ్రీనివాసులు, కె.వి.సుబ్బారావు,రామిశెట్టి. శ్రీ నివాసులు, బట్టేపాటి. వెంకటేశ్వర్లు,కర్తం. బాబు,కత్తి.చిన్న, నాగరాజు,పిండికట్టు. శ్రీనివాసులు, పి.రవి,కె.ఆనంద్, ప్రవీణ్,కళ్యాణ్ పాల్గొన్నారు

రూరల్ నియోజకవర్గంలో.. : జక్కా వెంకయ్య ఏడో వర్ధంతి సందర్భంగా సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఒకటి1, 2 డివిజన్స్ నవలకు తోట, మూడో మైలు, 17 డివిజన్ అపోలో సెంటర్, 20, 21 ఉమా రెడ్డి, గుంట వనం తోపు సెంటర్, 24 సుందరయ్య నగర్ సిడి బ్లాక్, 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు జక్కా వెంకయ్య ఆఫీస్ నందు, 26 డివిజన్ డ్రైవర్స్ కాలనీ, 29వ డివిజన్ వి మాలకొండ రెడ్డి నగర్ వద్ద , 30 వ డివిజన్ కొత్తూరు శ్రామిక నగర్, 31 డివిజన్ రామకోటయ్య నగర్, 32 వ డివిజన్ డైకస్ రోడ్డు, 36 డివిజన్ బొల్లినేని సెంటర్, 37 డివిజన్ క్రాంతి నగర్, 38వ డివిజన్ టేక్కేమిట్ట, కోనేరు మార్కెట్ సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య మాట్లాడారు. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత జక్కా వెంకన్న బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, పేదల సంక్షేమం కోసం తన చివరి శ్వాస వరకు అవిశ్రాంత పోరాటం నడిపిన మహనీయుడన్నారు. కట్టా సతీష్, ఎండి అజీజ్, నాగేశ్వర్ రెడ్డి, ఎం సుధాకర్, ఎస్కే ఖలీల్, కోటేశ్వరరావు, ఎండి రఫీ అహ్మద్, బి సంపత్ కుమార్, షాహీన బేగం, పి శ్రీనివాసులు, మాలకొండయ్య, ఆర్ వి రావు, సురేష్, ఇర్ఫాన్, కష్ణమూర్తి, జావీద్, రాజా, నజీర్, నారాయణరెడ్డి, పిచ్చయ్య, రమణయ్య, రత్నం, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, శివాజీ ఉన్నారు.

ఎసి కోనేరు మార్కెట్ ప్రాంతంలో.. ఉద్యమ సూర్యుడు జక్కా వెంకన్న గారి ఏడో వర్ధంతి సందర్భంగా ఏసీ కోనేరు మార్కెట్ నందు సిపిఎం సిఐటియు కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు.నగరంలోని ఏపిఎస్ ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం వద్ద ఆర్‌టిసి ఉద్యోగులు కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు జక్కా వెంకన్న 7వ వర్ధంతి ని పురస్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో.. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య గారి ఏడవ వర్ధంతి పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ,సి,డి బ్లాక్ ,జాషువా నగర్ ,అంబేద్కర్ నగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో 7వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే పెంచల నరసయ్య రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే సాయినాథ్ శాఖ కార్యదర్శి కె సురేష్ పాల్గొన్నారు.

డ్రైవర్స్ కాలనీలో : 26 డివిజన్ డ్రైవర్స్ కాలనీ లో పార్టీ సీనియర్ నాయకులు పులిమి. నరసింహ రెడ్డి జక్కా వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. రూరల్ కార్యదర్శి కొండా. ప్రసాద్, రూరల్ నాయకులు సంపత్, డివిజన్ కార్యదర్శి ఇర్ఫాన్, శివాజీ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

జిజిహెచ్‌లో రక్తదాన శిబిరం :జక్కా వెంకన్న 7 వ వర్ధంతి సందర్భంగా (జిజిహెచ్) ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం శిబిరం నిర్వహించారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులు యూనియన్ గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్ ,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గంగాధర్,అధ్యక్ష కార్య దర్శులు కమ్మటి శ్రీనివాసులు,షేక్ సందానీ బాషా,కార్యవర్గ సభ్యులు సురేంద్ర, సాయి ప్రసాద్,సురేష్ రాజు మధు, విజయ్ కుమార్, యస్వంత్,వెంకటేష్, ఉన్నారు.

శెట్టిగుంట రోడ్డులో..

21, 22 డివిజన్లలో..

24వ డివిజన్‌లో..

ఎసి నగర్‌లో..

17వ డివిజన్‌లో..

"ప్రగతి చారిటీస్"కి నిత్యావసరాలు

భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత వెంకయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రగతి చారిటీస్ వారికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరకాల దయాకర్ మాట్లాడుతూ జీవించినంత కాలం పేద ప్రజల సంక్షేమం, సమాజాభివద్ధి కోసం పాటుపడిన మహనీయుడు జక్కా వెంకయ్య వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు సహకరిస్తున్న జక్కా వెంకయ్య కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు ఏ శ్రీనివాసులు, ప్రగతి చారిటీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపన్యాసకులు మణిపాల్‌రెడ్డి మృతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు ఆంగ్ల విద్యను నిరంతరాయంగా బోధిస్తూ ,ఎంతోమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి కె మణిపాల్ రెడ్డి మరణించారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో ఉద్దండుని గా పేరు ప్రఖ్యాతలు గడించి, అనేక కళాశాలలో, పాఠశాలల్లో రాజీ లేకుండా, విద్యార్థులకు ఆంగ్ల విద్యపై మక్కువ కలిగే విధంగా బోధించిన, మణిపాల్ రెడ్డి అనారోగ్య కారణంగా గురువారం మరణించారు. ఆయన మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తెట్టులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని తెట్టు గ్రామంలో సుల్తాన్ అమ్మ తిరుణాల సందర్భంగా ముమ్మరంగా పారిశుధ్య పనులు చేస్తున్నారు. వచ్చే పోయే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చుట్టూ ఉన్న జంగిల్ ను ప్రొక్లెయిన్ ద్వారా తొలగిస్తున్నారు. గ్రామంలో బ్లీచింగ్ చల్లించడం జరిగిందని ఆ గ్రామ టిడిపి నాయకులు ఎస్.కె జిలాని. ఎస్ కే బాబు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ ఉన్నారు.

మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి మండలం నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. గురువారం మండలంలోని పోకూరు, కొండసముద్రం తదితర గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు మహానాడుకు బయలుదేరారు. ప్రజా సమస్యల వలేటివారిపాలెం మండల టిడిపి నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, నలమోతు రాంబాబు, మన్నం చిరంజీవి, ముళ్ళమూడి మనోహర్, మాదాల నరసింహారావు, నాగినేని నారాయణ, గుర్రం సత్యం, జనిగర్ల చిన్నకొండయ్య, నవులూరి సుబ్బానాయుడు, నలమోతు రవీంద్ర వెళ్లారు.

ఉగ్రవాదులను శిక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి - గుడ్లూరు : మత సామరస్యం దేశ సమగ్రత పర్యవేక్షణ కోరుతూ గుడ్లూరులో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం సమైక్యతా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాజకీయ లబ్ధికోసం ఉగ్రదాడులను వాడుకోవడం సరికాదన్నారు. ఏప్రిల్ 22న పహలామ్‌లో పర్యాటకులపై ఉదాడిచేసి 26 మందిని పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులను తక్షణమే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. కే వెంకయ్య జి మల్లికార్జున ఎంసీలు ఎస్ కే ఖాదర్ బాషా మహిళా సంఘం నాయకురాలు సుంకర విజయలక్ష్మి పొట్లూరి అనూష డి బాలకోటయ్య ఎస్కే సుభాని కే పెద్ద మాలకొండయ్య ఎం వెంకటేశ్వరు ఉన్నారు.

సమైక్యతా యాత్రలో సిపిఎం నాయకులు

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : వలేటివారిపాలెం లోని బీసీ కాలనీ, వడ్డెపాలెంలోని వీదుల్లో విద్యుత్ స్థంబాలు ఒరిగిపోయాయి. ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు కొద్దిపాటి గాలి వీచినా కూలి పోయే అవకాశం ఉందని కాలనీ వాసులు చెబుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అదికారులు స్పందించి ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని కోరుతున్నారు.

హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి-నెల్లూరు : వేదాయపాళెం పోలీసు స్టేషన్ పరిధిలో 2021 జూన్ నెలలో చోటు చేసుకున్న ఓ హత్య కేసుకు సంబంధించి నిందితుడు తాజుద్దీన్‌కు జీవిత ఖైదు, రూ. 10 వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ గౌరవ జడ్జి పి.శ్రీనివాస్ తీర్పునిచ్చారు. 04.06.2021 న వేదాయపాలెం పరిధిలోని బుజబుజ నెల్లూరుకు చెందిన మతుని మేనమామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మతుని కుమారుడు తాజుద్దీన్ చెడు వ్యసనాలకు బానిసై ఆస్తి కోసం తండ్రితో ఉన్న మనస్పర్ధలను మనసులో పెట్టుకొని, తండ్రి అయిన షేక్ మస్తాన్‌ను కుడి వైపు మెడ మీద కత్తి తో దాడి చేసి చంపినట్లు ఫిర్యాదు మేరకు వేదాయపాలెం స్టేషన్ నందు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తగిన సాక్ష్యాలను పొందుబరచగా ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువుచేయడంతో గురువారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు వారు నిందితుడికి జీవిత ఖైదు, 10000/– జరిమానా విధించారు. ఈ కేసును అప్పటి వేదాయ పాలెం సిఐ పి.రామకష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు.

మా నాన్నపై కక్ష సాధింపు..

నేను అండగా ఉంటా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మా నాన్నపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత అన్నారు. గురువారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తన తండ్రి జైల్లో ఉన్న సమయంలో పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేశారని, ధైర్యం చెప్పారన్నారు. కష్ట కాలంలో మా కుటుంబానికి అండగా నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు, మీడియా మిత్రులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని, ఖచ్చితంగా న్యాయం గెలుస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. .నాన్న పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ..ఈరోజు మాది కాకపోవచ్చు, రేపటి రోజు తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా నాన్న జైలు నుండి కడిగిన ముత్యంలా తిరిగి వచ్చి, మరింత ఉత్సాహంతో ప్రజల కోసం తన గళం విప్పుతారన్నారు.

మాట్లాడుతున
కాకాణి కుమార్తె పూజిత

అక్రిడిటేషన్ గడువు పొడిగింపు

ప్రజాశక్తి-నెల్లూరు : జర్నలిస్టుల అక్రిడేజ్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మరో సారి పొడగించింది. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుంచి ఆగష్టు 31, 2025 వరకు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు చేసినట్లు డిపిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య కళాశాలలు ప్రయివేటీకరణ సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల ప్రకారం ఆరోగ్య బడ్జెట్టును 6 శాతం జిడిపి ని కేటాయించి ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయడం వైపు దష్టి పెట్టకుండా, కూటమి ప్రభుత్వం మరలా పిపిపి విధానంలో వైద్య కళాశాలల ప్రయివేటీకరణ చేయడాన్ని వెంటనే మాను కోవాలంటూ విజ్ఞప్తి చేస్తూ ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన వివరాలను పత్రికలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టరు ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావు విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం తీసుకునే నిర్ణయాలు కీలకమైనవి. అయితే, నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 సంవత్సరాలకు ప్రయివేటు వారికి లీజుకు ఇచ్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వస్తున్న వార్తలుతమను తీవ్రంగా కలవరపరుస్తు న్నాయన్నాకరు. ఈ నిర్ణయం ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని భావిస్తు న్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగానే ఉండాలని, ఈ ప్రయి వేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని ప్రజా ఆరోగ్య వేదిక తరఫున మేము కోరుతున్నాము. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడే దిశగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

నామమాత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం మండలం, మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని గోకుల బందావనం సమీపంలో ధ్వని ప్రమోటర్స్ ప్రైవేటు లిమిటెడ్ కు 32.758 హెక్టార్లు భూమి ఇచ్చేందుకు ప్రజాభిప్రాయ సేకరణ నామమాత్రంగా అధికారులు ప్రజాప్రాయ సేకరణ చేశారు. కనీసం స్థానికులు పట్టుమని పదిమంది కూడా లేకపోవడం గమనార్హం. ఆర్డిఓ అనూష, సైదాపురం తహశీల్దార్ రమాదేవి లతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అధికారి అశోక్ కుమార్, హాజరయ్యారు. ఇప్పటికే సైదాపురం మండలం లో జీవ వైవిధ్యానికి ముప్పుగా మారిపోయిన మైనింగ్ క్వారీలు,పౌడర్ ఫ్యాక్టరీలు విడుదల చేసే దుమ్ము, ధూళి,శబ్దాలు వల్ల జనజీవనం కు సైతం ప్రాణాంతకంగా మారిపోయాయి. ఈ మైనింగ్ వల్ల స్థానికంగా ఉద్యోగాలు విషయం,పర్యావరణం పరిరక్షణ పై పరిశ్రమ తీసుకోబోతున్న చర్యలు కు అధిక శాతం స్థానిక ప్రజల ఆమోదం పొందితేనే పబ్లిక్ హియరింగ్ పూర్తి అయినట్టు భావించాలి. అయితే ఈ రోజు మొలకపుండ్ల లో ఆర్డివో,ఎమార్వో, సమక్షం లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా ముగించడం వెనుక పరిశ్రమకు లబ్ధి చేకూర్చడం తప్ప స్థానిక ప్రజలుకు జరిగే మేలు ఏమి ఉండదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి : తహశీల్దార్

స్థానిక మీడియా వారికి ఎలాంటి సమాచారం లేదు అని ప్రజాశక్తి వివరణ కోరగా , ధ్వని ప్రమోటర్స్ కంపెనీకి సంబంధించిన వాళ్ళు మీడియాకి సమాచారం తెలపాలి అని తహశీల్దార్ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ పై స్థానికులకు ఏదైనా సమస్య ఉంటే వినతి పత్రం ద్వారా సమర్పించుకోవచ్చని తెలిపారు.

నూతలపాటి రమాదేవి మృతి

సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలం చేవూరు గ్రామ సిపిఎం నాయకులు, విశ్రాంత విఆర్ఓ నూతల పాటి వెంకటేశ్వర్లు సతీమణి రమాదేవి మతిచెందారు. ఆమె మృతిపట్ల సిపిఎం గుడ్లూరు మండల కమిటీ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది. సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రమా దేవి మతి నూతలపాటి కుటుంబానికి, పార్టీకి తీరని లోటుఅని అన్నారు. రమాదేవి సిపిఎం సానుభూతిపరురాలుగా, పార్టీకి సహాయ సహకారాలు అందించేవారన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరు ఇంటికి వెళ్లిన ఆప్యాయంగా పలకరించి భోజనం పెట్టేవారని తెలిపారు. ఆమె మతికి సిపిఎం గుడ్లూరు మండల నాయకులు, ఎంజాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, ఇరువురి బ్రహ్మయ్య, కందుకూరు గుడ్లూరు కార్యదర్శులు, ఎస్ ఎ గౌస్, జీవీబీ కుమార్ సంతాపం ప్రకటించారు సంతాపం తెలిపారు.

రమాదేవి (ఫైల్)

నేడు అంత్యక్రిలు

రమాదేవి అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామం చేవూరు గ్రామంలో జరుగుతాయని, అనంతరం తన పార్థీవదేహాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి, దానం చేస్తారని, సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు.

టిఆర్‌ఆర్'లో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి, ద్వితీయ సంవత్సరాలకి అడ్మిషన్లు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలితెలిపారు. వివిద కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం కోర్సులు వున్నాట్లు తెలిపారు. ఒకేషనల్ కోర్సులకి నందు అడ్మిషన్లు జరుగుచున్నవన్నారు. జూన్ రెండో తేదీ(జూన్2) నుండి కళాశాల పునః ప్రారంభమగును. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నీట్ ,ఎంసెట్,లా సెట్ ,టీచర్ ట్రైనింగ్ వంటి పోటీ పరీక్షలకు ఫ్రీ మెటీరియల్ అందజేస్తామన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న జూన్–21న జరుగు యోగ డే పురస్కరించుకొని గురువారం మునిసిపల్ కార్యాల యములో యోగ ట్రైనర్స్ పీ. శ్రీవసరావు, యం.నరసింహం, యు.సుబ్రహ్మణ్యం వారి చే పట్టణంలో సచివాలయాల పరిదిలో గుర్తించబడిన 170మంది ట్రైనర్స్ కి యోగ ప్రాక్టీసు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యాక్రమములో భాగంగా యోగ ఆసనాలు గురించి, ప్రనయములు, సూర్యనమస్కారములపై అవగాహన కల్పించడం జరిగింది.

సిఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికగా ప్రకటించడం పట్ల బెజవాడ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని ప్రసాద్ మహానాడు వేదిక పై కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి వలేటివారిపాలెం : మండలంలోని కాకర్లపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారా ములు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోపండుగ వాతావరణం నెలకొంది.

పలుచోట్ల జక్కా వెంకయ్య వర్ధంతి

నెల్లూరు రూరల్

అనంతసాగరం

అల్లూరు

ఎఎస్‌పేట


బిట్రగుంట


బుచ్చిరెడ్డిపాళెం

దగదర్తి


ఇందుకూరుపేట

కావలిలో

కావలిరూరల్‌లో

కొడవలూరులో

కోవూరులో

మర్రిపాడులో

ముత్తుకూరులో

ఉదయగిరిలో

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

కామ్రేడ్ జక్కా వెంకయ్య 7వ వర్ధంతి బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో సిపిఎం కార్యాలయం లో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు, అధ్యక్షులు షేక్ మునీర్ అహ్మద్, షేక్ జానీబాషా, పడవల సుబ్రహ్మణ్యం, కొమ్మి శ్రీనివాసులు, రాధయ్య, రాజయ్య, మాల్యాద్రి, మల్లికార్జున , రాహూల్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమపడిన వ్యక్తి జక్కా వెంకయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య అన్నారు. జక్కా వెంకయ్య వర్ధంతి సందర్భంగా గురువారం సి,పి,ఎం, కార్యాలయంలో జక్కా వెంకయ్యకు పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడారు.కార్యక్రమంలో చల్లా నరహరి, రామయ్య, పోట్లూరి శ్రీనివాసులు, బాదుల్లా, ఎస్ కె అన్వర్ బాషా, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

కామ్రేడ్ జక్కా వెంకయ్య 7 వర్ధంతి సందర్భంగా మామిడిపూడి గ్రామంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు మామిడిపూడి శాఖ కార్యదర్శి నక్క శ్యాం ప్రసాద్ మాట్లాడారు.కార్యక్రమంలో నక్క రాధ య్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

కామ్రేడ్ జక్కా వెంకయ్య గొప్ప అనుభవశాలి అని జిల్లాలో నాయకులు మంత్రులు ఆయన సలహాలు తీసుకొని పని చేశారని సిపిఎం నాయకులు గోనె దయాకర్ చెప్పారు. జక్కా వెంకయ్య ఏడవ వర్ధంతి సందర్భంగా మండలంలోని నార్త్ రాజుపాలెం సెంటర్లో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహులు, మండల సిపిఎం నాయకులు దేవానందం, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

కామ్రేడ్ జక్కా వెంకయ్య 7వ వర్ధంతి వేడుకలను కోవూరులోని బజార్ సెంటర్లో మనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మ హనీయుని చిత్రపటానికి ఐద్వా నాయకురాలు జక్కా శేషమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఏ కష్టం వచ్చినా పేదలు వెంకన్న కోసం వెతుక్కుంటూ వచ్చేవారన్నారు. ఆ మహనీయుడు అగ్రకులంలో జన్మించినా బడుగు బలహీన వర్గాల కోసం దళితవాడలో నిద్రించి వారి సమస్యలను అడిగి తెలుసుకునే వారన్నారు. జిల్లాలో జరిగిన అక్షరాస్యత, సారా ఉద్యమం, తదితర ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించి పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచి పోయారన్నారు. అటువంటి నాయకున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో జి. శేషయ్య, జి.బుజ్జయ్య, పెద్దబ్బయ్య, శ్రీనివాసులు, సుబ్బారావు, ఎస్కె బాబు, అఫ్రోజ్, రమేష్, చాన్‌బాషా, యువి రమణయ్య, పాతిమా, బాబు, హరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని అన్నా రెడ్డిపాలెం అన్ని గ్రామాల పంచాయతీలలో జక్కా వెంకన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్

నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం, దేవరపాలెం ములుమూడి సౌత్ మోపూరు, కందమూరు, పాత వెల్లంటి, దొంతాలి గ్రామాలలో నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య గారి 7వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత జెవి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాలు,రక్తదాన శిబి రాలు నిర్వహించారు. పాత వెల్లంటి గ్రామం లో 32మంది యువకులు రక్త దానం చేశారు. కార్య క్రమంలో పాల్గొన్న సిపిఎం సెక్రటేరియట్ సభ్యులు మాదాల .వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ మార్క్సిస్టు మేధావి,ఆదర్శ కమ్యూనిస్టు జిల్లాలో ఏ సమస్య వచ్చినా మార్క్సిస్టు దక్పథం తో పరిశీలించి పరిష్కారం చెప్పగలిగిన నాయకుడని అన్నారు.కార్య క్రమంలో పాతవెల్లంటి.సర్పంచ్ పాదర్తి.రాధ, సిపిఎం మం డల కార్యదర్శి పి.జనార్ధన్, యడవల్లి.రమణయ్య, ముత్యాల.నాగయ్య, అట్ల.అనిల్, జానా.లక్ష్మి ప్రసాద్ పచ్చురు ప్రభాకర్, పి.చెంచయ్య, పి.సుబ్రహ్మణ్యం,గుంటి.నాగరాజు,శ్రీపతి.వెంకయ్య, శ్రీపతి.దయాకర్, పాదర్తి.నారాయణ, జి.వెంకటేశ్వర్లు, సాంబయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.

జక్కా వెంకన్న 7వ వర్ధంతి సందర్భంగా స్థానిక శివరామ సుబ్బయ్య భవనం సిపిఎం కార్యాలయంలో గురువారం సిపిఎం సీనియర్ నాయకులు వి మల్లికార్జునరావు, ఎస్ వెంకయ్య , జక్కా వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, బి కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ జక్కా వెంకయ్య ఏడవ వర్ధంతి కావలి శివరామ సుబ్బయ్య భవనంలో జలదంకి లో సురే చెంచు రెడ్డి భవనంలో బ్రాహ్మణ కాక లో పాటి మీద జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి జలదంకి గ్రామ కార్యదర్శి రావి మాల్యాద్రి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గడ్డం మాల్యాద్రి వెంకన్నకు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు.కార్యక్రమంలో రాధాకృష్ణయ్య, జలదంకి మండలం కార్యదర్శి ఎం ఆంథోనీ బాబు, గడ్డం విజయలక్ష్మి, బత్తుల నరసింహం, పుట్టుబోయిన మాధవ, మైనంపాటి సురేష్, సవ్యసాచి కుమార్ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి

జక్కా వెంకయ్య ప్రజా ఉద్యమాల సారధి అని సిపిఎం మండల బాధ్యతలు గోపసాని రమేష్ అన్నారు. గురువారం జక్కా వెంకయ్య ఏడవ వర్ధంతి సందర్భంగా మండలంలోని అల్లూరు రోడ్డు నారాయణపురం దామవరం దగదర్తి లోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వంటేరు సుధాకర్, చల్లా మాలాద్రి, మురికి సేనయ్య, గురజాల వెంకటేశ్వర్లు. గోపసాని మధు, గోపసాని కృష్ణయ్య, గొల్లపల్లి రామయ్య, మంద మహేష్, పెరికల మాల్యాద్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలోని బసవారెడ్డి శంకరయ్య స్మారక భవనంలో గురువారం సిపిఎం నేత జక్కా వెంకయ్య ఏడవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపసాని రమేష్, మండల కన్వీనర్ షేక్ అబ్దుల్ రషీద్, పాటి భాస్కర్, రమణయ్య ,మాలపాటి అంకయ్య, యద్దల చిన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజా సేవకుడు జక్కా వెంకయ్య అని ఇందుకూరుపేట మండల సిపిఎం నాయకులు మైపాటి కోటేశ్వరరావు అన్నారు.గురువారం జక్కా వెంకయ్య 7వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం కౌలు రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల సిఐటియు అధ్యక్షులు ఎస్.కె చాన్‌బాషా, దయాసాగర్, ఖాదర్‌బాషా, వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

జక్కా వెంకయ్య 7వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి అధ్యక్షతన వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు దిలియాజ్, సిపిఎం నాయకులు అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

జక్కా వెంకయ్య 7వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె. రమణయ్య పలువురు నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, ఫర్దిన్ బాషా, కామాక్షమ్మ, పందిళ్ళ వెంకటేశ్వర్లు, నాయబ్, వెంకటేశ్వర్లు, కళ్యాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

జక్కా వెంకయ్య 7వ వర్ధంతి స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం లో సిపిఎం సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జక్కా వెంకయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి, రత్నయ్య ,సూర్య నారాయణ, సుధాకర్, ముప్పల్ల తిరుపతి, హాజరత్తయ్య, ఖాజావలి, పోలి రెడ్డి, పోలయ్య, రసూల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

జక్కా వెంకయ్య 7వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళ పుల్లయ్య, జక్కా వెంకయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడారు. అనంతరం వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించి 174మందికి ఉచిత కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు,వేము పెంచలయ్య,గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, జక్రయ్య, తిరుపతి , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మస్తాన్ మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-ఉదయగిరి

భవన నిర్మాణ కార్మిక రంగంలో భవన నిర్మాణ మండల అధ్యక్షులు సెంట్రిక్ మేస్త్రి షేక్ మస్తాన్ మృతి తీరనిలోటని సిఐటియు జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని అగ్రహారంలో తన నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారు మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఫర్దిన్ బాషా, పందిళ్ల వెంకటేశ్వర్లు, నాయబ్, భవన నిర్మాణం కార్యదర్శి భీమయ్య, బొజ్జ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనుల్లో అలసత్వం విడనాడాలి.

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించిందని,లబ్ధిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా సంబంధిత సచివాలయ పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సచివాలయం పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో 1.30 కోట్ల వ్యయంతో జరుగుతున్న సబ్ ట్రెజరీ కార్యాలయ నిర్మాణ పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జరుగుతున్న నిర్మాణ పనులను నిశితంగా పరిశీలించి సంబంధిత భవన నిర్మాణ పనులు పొందిన కాంట్రాక్టర్కు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి కిరణ్ కుమార్, ట్రెజరీ ఉద్యోగులు కోటేశ్వరరావు, కొండలరావు, తదితరులున్నారు.

ఆత్మకూరులో

మహానాడుకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడపలోని మహానాడు తలపెట్టడంతో ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నాల్గవ వార్డు టిడిపి ఇన్చార్జి మధు ఆధ్వర్యంలో అనేకమంది టిడిపి నాయకులు కార్యకర్తలు బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నారు.కడపలో జరిగే మహానాడు ను జయప్రదం చేయడానికి నాల్గవ వార్డ్ నుండి అనేకమంది బయలుదేరి జయప్రదం చేస్తామని సందర్భంగా తెలియజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: కడపలో జరుగుతున్న 43వ మహానాడుకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం వాహనాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుభారీ వాహనాల్లో తరలివెళ్లారు.

దామిశెట్టి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలిలో వైఎస్ఆర్సిపి స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల పరమపదించడంతో వారి కుటుంబ సభ్యుల్ని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తన తండ్రికి ఉన్నఅనుబంధాన్ని రాంకుమార్రెడ్డి గుర్తు చేసుకున్నారు.దామిశెట్టి శ్రీనివాస నాయుడు డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి, విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారన్నారు.అలానే రాజకీయం గా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అన్నారు,

వైభవంగా వెంగమాంబ దంపతుల పల్లకి సేవ

ప్రజాశక్తి-దుత్తలూరు

మెట్ట ప్రాంత ఆరాధ్య దైవమైన కొంగు బంగారంతో కొలిచే కల్పవల్లిగా శ్రీ వెంగమాంబ దేవస్థానంలో మండల పరిధిలోని నర్రవాడ గ్రామంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు.వేకువజామునుంచే వివిధ అభిషేకాలు అమ్మవారికి చందన అలంకరణ పూలతో ప్రత్యేకంగా అలంకరణ తీర్చడం జరిగింది. కుంకుమార్చన చేపట్టారు.అనంతరం వెంగమాంబ,గురవయ్య నాయుడు దంపతులకు ప్రత్యేక అలంకరించి పల్లకి సేవలో ఉంచి దేవస్థానం చుట్టూ ఊరేగింపు చేశారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని కృష్ణారెడ్డి పాలెం, పెద్ద కొండూరు, వెలగపాడు, అనంతపురం, కాకుటూరు, పోలంపాడు రైతుసేవాకేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి ముసునూరు సురేష్ బాబు తెలిపారు. ఆయా రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకుని నగదు చెల్లించిన రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు.కార్యక్రమంలో వీఏఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE :: NELLORE
E.P.No.540/2018
O.S.No. 99/2014

Kandukuru Leela,
D/o **Chengaiah Achari** - Decree Holder / Plaintiff
Vs.
Gajjala Vimala,
W/o Late **Srihari** - Judgment Debtor/Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే16-06-2025 దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

Nellore Registration District – Nellore Municipal Corporation – Nellore Bit 1- Nellore Town – Ward No.14, Old Door No.72, New Door No.86, Siddabattunivari Street, Kapu Street – the extent of 576 square feet of site in which constructed RCC building area of 216 square feet – **bounded by: East** : Doddi Wall of Kurapathi Rathnam Naidu. **South** : Joint passage, **West** : Joint Wall in between this house and house of Siddabattuni Rukminamma, **North** : Vuyyala channel. With all easementary rights.

DHR Value of : Rs.50,00,000/-
Field Assistant Value of : Rs.60,00,000/-
Market Value of : Rs.38,41,840/-

S.V.M.K.V.Prasad Rao, B.Com., L.L.B.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

కూటమి ప్రభుత్వంలో ఇలాంటి శిక్షలా..

ప్రజాశక్తి-నెల్లూరు

నేరం చేసిన నిందితులను శిక్షించేందుకు చట్టాలున్నాయి. చట్ట ప్రకారం శిక్షించాలి... కానీ మన రాష్ట్రంలోని తెనాలిలో నడిరోడ్డుపై దళిత మైనారిటీ యువకుల పై పోలీసులు జనం చూస్తుండగానే విచక్షణారహితంగా అమానుషంగా కాళ్లు తొక్కి పెట్టి బాధితులు గుండెలవిసేలా ఆర్తనాదాలు చేస్తున్నా లాఠీ ఛార్జీ చేయడా న్ని ఖండిస్తున్నామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రఘురామయ్య, ఆలూరు తిరుపాలు తెలిపారు. ఇలాంటి శిక్షలు వేయడం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుక వస్తుందన్నారు. బహిరంగంగా లాఠీచార్జి చేసిన సిఐ రాములు నాయక్, రమేష్ బాబు, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అమానుష దాడినితీవ్రంగా ఖండింస్తున్నామన్నారు.

In the Court of the Principal Senior Civil Judge : Nellore.
E.P.No. 112 / 2024
O.S.No. 337 / 2017

Rayavarapu Seethamma - DHR / Petitioner
Vs
1. Ramireddy Saradamma
2. Dampuru Pavan Kumar Reddy
- JDR's / Respondents

Notice

To,
JDR-1. Ramireddy Saradamma,
W/o **Vijaya Kumar Reddy,** residing at D.No.26/3/24, Behind Vinayaka Temple, B.V.Nagar, Nellore City.
JDR-2. Dampuru Pavan Kumar Reddy,
S/o **Sudhakar Reddy,** running Sai Surya Dhaba Hotel, D.No.11/195, Bujabuja Nellore, Nellore City.

పై నెంబరున డిక్రీహోల్డరు, జె.డి.ఆర్స్‌ని ఇ.పి. షెడ్యూలు ఆస్థి నుండి ఖాళీ చేయించి డి.హెచ్.ఆర్‌కు స్వాధీన పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో జె.డి.ఆర్స్ అయిన మీకు ఆర్డర్ 21 రూల్ 35 నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.నరసింహారావు, బి.ఎ., బి.ఎల్.,
జె.శివయ్య, బి.ఎ., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 121 / 2023

Chirra Raghurami Reddy - Plaintiff
Vs
1. Kurugunta Krishna Reddy (Since died) and 3 others - Defendants

Notice

To,
D2. Kurugunta Suneetha,
W/o **K. Krishna Reddy,**
D3. Kurugunta Harish,
S/o Late **Krishna Reddy,**
D4. Kurugunta Sainath,
S/o Late **Krishna Reddy,**
D2, D3 & D4 are resident of D.No.27/7/2237/1, 6th Cross Road, A.C. Nagar, Nellore City.

పై నెంబరు గల కేసులో వాది తన ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 2, 3 మరియు 4 ప్రతివాదులైన మీ నోటీసు నిమిత్తం **తే25-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

D. Chandra Sekhar, B.Com., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
I.A.No. 147 / 2023
O.S.No. 121 / 2023

Chirra Raghurami Reddy
- Petitioner/Plaintiff
Vs
1. Kurugunta Krishna Reddy (Since died) and 3 others - Respondents / Defendants

Notice

To,
R2. Kurugunta Suneetha,
W/o **K. Krishna Reddy,**
R3. Kurugunta Harish,
S/o Late **Krishna Reddy,**
R4. Kurugunta Sainath,
S/o Late **Krishna Reddy,**
R2, R3 & R4 are resident of D.No.27/7/2237/1, 6th Cross Road, A.C. Nagar, Nellore City.

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు తన బాకీ రాబట్టుకొనుటకు పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తు కావించమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఆర్2, ఆర్3 మరియు ఆర్4 అయిన మీకు నోటీసు నిమిత్తం **తే25-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

D. Chandra Sekhar, B.Com., B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Civil Judge (Senior Division), Kavali
IA No. 33/2025
OS NO.90/2015

Between :
Puvvala Sai Ganesh and others - Petitioners
Vs
Puvvala Siva Prasad and others - Respondents
To,
R5) **Alla Ramanamma,** W/o **Balaiah,** Vengaiah gari palem, Kavali.
R6) **Nimmakayala Padma,** W/o Malyadri, Vengalarao Nagar, Kavali town.
R7) **Usa Saila,** W/o **Seenaiah,** Thoofan Nagar, Kavali town.
R8) **Bellam Srinu,** s/o Late **Hanumantharao,** M/o Late **Audilakshmi,** Chevuru Village. అనువారికి,

ఈ నంబరున పిటిషనర్లు మీపై U/Or 22 Rul 4.CPC, R/W sec 151CPC petition దాఖలు చేసి యున్నందునకు మీకు నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
పి.శ్రీనివాసమూర్తి,
పిటిషనరు తరుపు న్యాయవాది, కావలి.

మహానాడుకు తరలిన నాయకులు...

ప్రజాశక్తి- ఉదయగిరి

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభకు స్థానిక బిసి నాయకులు గురువారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల బీసీ సెల్ అధ్యక్షులు బడబాగ్ని నరసింహారాజు మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మట్ల రామయ్య లక్ష్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో గట్టి బోయినకాంతారావు మట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీ **శీలం సురేష్ రాజ,** తండ్రి **నాగేశ్వర రావు,** నివాసం: డోరు నెం.7-5-23/ఆర్, మూర్తిశెట్టివారివీధి, కావలి టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూ లముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ **పత్తి ప్రసాద్** గారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 02-02-2015 దాక్యుమెంటు నెం. 335/2015** ద్వారా కొనుగోలు చేసినారు. తదుపరి సదరు **పత్తి ప్రసాద్** క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ **బొట్టా బుచ్చయ్య** గారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయ పత్రం తే07-06-2010ది దాక్యుమెంటు నెం.3018/2010** ద్వారా కొనుగోలు చేసినారు. నా క్లయింట్ **తే10-05-2025దిన** కావలి 2టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కావలిలోని ట్రంక్ రోడ్, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో **ఒరిజినల్ లింకు దాక్యుమెంటు నెం.3018/2010** ను పోగొట్టుకున్నాడు. వెంటనే నా క్లయింట్ చుట్టు ప్రక్కల విచారించినను సదరు ఒరిజినల్ లింకు దాక్యుమెంటు కనిపించలేదని చెప్పుచున్నాడు. సదరు **ఒరిజినల్ లింకు దాక్యుమెంటు నెం.3018/2010 రు** ఎవ్వరికైనను దొరికినయెడల పై తెలిపిన నా క్లయింట్ అడ్రస్సుకు గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైనా ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి **ఒక వారం రోజుల లోపల** నా క్లయింట్‌కు గానీ లేదా ఈ క్రింది చిరునామాకు గానీ తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రి.డి. యిలాకా, కావలి సబ్ రిజిష్టరులో చేరిన కావలి మునిసిపాలిటీ, కావలి బిట్-1 గ్రామ సర్వే నెం.997/2 ఎల్.పి.నెం. 42/99 లోని ప్లాటు నెం.4, మూర్తిశెట్టివారి వీధి, డోరు నెం.7-5-23/ఆర్, అసిస్‌మెంటు నెం.10300 16321 కి సంబంధించిన 27 1/2 అంకణములు స్థలములో పడమర వైపున గల 7 అంకణములా 62 చ.అ. లేక 62.88 చ.గ. స్థలము అందులోని 432 చ.అ. ఆర్.సి.సి. కట్టుబడి గల మిద్దె ఇల్లుతో సహా. సదరు ఇల్లు స్థలమునకు **హద్దులు : తూర్పు:** బొట్టా బుచ్చయ్య గారి ఇల్లు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.6 గల స్థలము, **ఉత్తరం:** ప్లాటు నెం.3 గల స్థలము. పై హద్దులలోని ఇల్లు యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

G.S.R.Ravi Teja Reddy, B.Com., L.L.B., L.L.M., Advocate, Door No.23/1150/140, Near Pyramid Lectures Colony, Magunta Layout North, SPSR Nellore-524003, Cell: **70134 55477.**